

ఫార్మసి వద్ద మందుల కోసం నిలబడిన రోగులు

మండల కేంద్రాలలో ఉన్న కమ్యూనిటీ సివిల్ ఆసుపత్రులకు సిబ్బంది కొరతతో పాటు మందులు కొరత, నిధుల లేమి పట్టిపీడిస్తున్నాయి. ఉట్నూర్ ఆసుపత్రికి సంవత్సరానికి రూ.13కోట్ల మేర ఔషదాలు సరఫరా కావల్సి ఉంది. కాని గత రెండేళ్లుగా రెండు మూడు కోట్ల రూపాయల మందులు కూడా అందడం లేదని తెలుస్తుంది. బోథ్, నార్నూర్, జైనూర్, సిర్పూర్ కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాలలోని సీహెచ్‌సీలా పరిస్థితి కూడా షర మాములుగానే కనిపిస్తుంది. జిల్లా కేంద్రంలోని సెంట్రల్ డ్రగ్‌స్టోర్ నుంచి ప్రతినెలా ఆయా ఆసుపత్రుల, పీహెచ్‌సీల ఇండెంట్ మేరకు మందులు సరఫరా చేయాల్సి ఉండగా అక్కడ లేక పోవడం వల్ల ఇక్కడికి రావడం లేదని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రజలకు కావాల్సిన పారాసెటమల్ ఇంజక్షన్, డైక్లోఫెనిక్ ఇంజక్షన్, రెంటాక్, పెంటాక్ లాంటి ఇంజక్షన్లు, మాత్రలు సైతం సీహెచ్‌లలో అందుబాటులో లేవని తెలుస్తుంది. పీసీఎం గ్లూకోజ్ ధర రూ.500 బయట మార్కెట్లో ఉంది. ఇవి సెంట్రల్ డ్రగ్‌స్టోర్స్ నుంచి రాక పోవడంతో

(తరువాయి 6వ పేజీలో...)



ఉట్నూర్‌లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి

దవాఖానాల్లో.. మందుల కొరత!

- ఏజెన్సీ ప్రాంతంలోని ఆసుపత్రులల్లో అన్నీ సమస్యలే..
- వేధిస్తున్న ఔషధాల లేమి
- పలుచోట్ల సిబ్బంది కొరత
- ఆసుపత్రుల నిర్వహణకు విడుదల కాని నిధులు
- ఆదివాసీలకు సకాలంలో అందని వైద్య సేవలు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అభివృద్ధి నిధుల గ్రహణం
- ఉమ్మడి జిల్లాలో కమ్యూనిటీ సివిల్ ఆసుపత్రులతో పాటు 72 పీహెచ్‌సీలు

ఉట్నూర్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి) పేద మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత వైద్యంతో పాటు మందులు అందుబాటులో ఉండాల్సి ఉండగా.. ప్రభుత్వ ఆసుపత్రులకు నిధుల కొరత ఏర్పడడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత రెండేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రులకు కావాల్సిన నిధులు ప్రతియేటా విడుదల చేయాల్సి ఉండగా నిధులు విడుదల కాకపోవడంతో ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సమస్యల్లో కూరుకు పోతున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బతుకుబండి సాగించ లేనిపేద మధ్య తరగతి ప్రజలు, ప్రభుత్వ ఆసుపత్రలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఏ చిన్న రోగానికి వెళ్లిన ప్రైవేట్ ఆసుపత్రిలో భారీగా బిల్లులు అవుతుండడంతో ప్రభుత్వ ఆసుపత్రుల పై ఆధారపడి వెళ్తున్న ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా కావల్సిన మందులు లభించక ఉన్న మందులు ఇచ్చి, లేని మందులు ప్రైవేట్‌లో కొనుకోవాలని ఫార్మాసిస్టులు సూచిస్తున్నారు. దీంతో ప్పరజలు ఆందోళన చెందుతున్నారు.

సక్రమంగా అందని వైద్య సేవలు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కమ్యూనిటీ సివిల్ ఆసుపత్రులతో పాటు 72 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులో తేవాలని భావించిన ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో ఉన్న ఆసుపత్రిని ఉట్నూర్ ఏజెన్సీ కేంద్రానికి మారిస్తే ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మరింత వైద్య సేవలు భావించి ఆదిలాబాద్‌లో ఉన్న జిల్లా ఆసుపత్రి బోర్డును ఉట్నూర్ సివిల్ ఆసుపత్రి ముందు పెట్టారు. కాని జిల్లా ఆసుపత్రి బోర్డుకు పరితం కాగా సేవలు మాత్రం కమ్యూనిటీ సివిల్ ఆసుపత్రివే ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఉట్నూర్, బోథ్, నార్నూర్



దంతన్‌పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సిబ్బంది మందులు బయట తీసుకోమన్నారు
: అర్జున్, గురుకుల విద్యార్థి, ఉట్నూర్



ఉట్నూర్ పట్టణంలోని గురుకుల కళాశాలలో చదువుకుంటున్నాను. కడుపునొప్పి తీవ్రం కావడంతో ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్లు పరీక్షించి మందులు రాసి ఇచ్చారు. ఆసుపత్రి ఫార్మాసీలో కొన్ని మందులు ఇచ్చి సైక్లో పెన్ మాత్రలు బయట కొనుక్కోమన్నారు.

చిన్న పిల్లల మందులు లభించడం లేదు
: శ్రీనివాస్, స్థానికుడు, శాంతినగర్



నా కూతురు అన్వితకు తీవ్ర జ్వరం రావడంతో ఆసుపత్రికి తెచ్చాను. డాక్టర్ పరీక్షించి మందులు రాసి ఇచ్చారు. ఫార్మాసిలో డాక్టర్లు రాసిన మందులు ఏవి లేవని ఇన్ని బయట కొనుక్కొమని చెప్పారు. ఇలా అయితే ప్రభుత్వ ఆసుపత్రి ఉండిదండగా అంటూ శ్రీనివాస్ ఆసుపత్రి సేవలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం
: ఉపేందర్, వైద్యుడు, ఉట్నూర్

ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. అంతేకాకుండా అత్యవసర మందులు కొనుగోలు చేసి తెచ్చి ఉంచుతున్నాం. సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి మందులు రావాల్సి ఉంది.

పెరుగుతున్న చలి తీవ్రత

- జిల్లాలో తగ్గుతున్నఉష్ణోగ్రత
- పొగమంచుతో కమ్ముకుంటున్న ఆదివాసీ గిరిజన పల్లెలు
- చలిమంటలతో ఉపశమనం 6



ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

- పేపర్-1కు 10,255, పేపర్-2కు 6581మంది హాజరు
- పరీక్షా కేంద్రాలను తనికీ చేసిన కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ గౌస్‌ఆలం 7



సాలేగూడలో నీటి కష్టాలు

- వారం నుంచి నిలిచిపోయిన 'మిషన్ భగీరథ' నీటి సరఫరా
- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని సంబంధిత శాఖ అధికారులు 7





ఎంపీ కేసీ వేణుగోపాల్‌ని కలిసిన ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొజ్జు

ఉట్నూర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర రాష్ట్రంలోని చంద్రపూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో ఖానాపూర్ శాసన సభ్యుడు వెడ్మ బొజ్జుపటేల్ ఆదివారం పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహారాష్ట్ర చేరుకున్న ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ కేసీ వేణుగోపాల్‌ని శాసన సభ్యుడు వెడ్మబొజ్జు పటేల్ మర్యాద పూర్వకంగా కలిశారు. వారితో ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు ఇచ్చోడలో గ్రామసభ

ఇచ్చోడ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మణ్ అధ్యక్షతన సోమవారం ఉదయం 11గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ ఈవో సూర్యప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివాసీ నాయకులు, ఆదివాసీ సంఘల ఆధ్వర్యంలో వారు చేసిన అభ్యర్థన ఆధారంగా వారి డిమాండ్లను గ్రామసభలో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన నాయకులు

బోథ్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బోథ్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మంత్రి నివాసం వద్ద కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందాల్సిన బీసీ స్కాలర్‌షిప్‌ల గురించి వినతిపత్రం అందించారు. స్కాలర్‌షిప్‌లు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని వివరించామని నాయకులు తెలిపారు.

డీఎస్‌పీ నూతన కార్యవర్గం ఏర్పాటు

బోథ్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): బోథ్ మండల ధర్మ సమాజ్ పార్టీ డీఎస్‌పీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ తెలిపారు. అధ్యక్షుడిగా కొండమడుగు గణేష్, ఉపాధ్యక్షుడిగా పెందూర్ జగదేవ్, నామోజీ గజానంద్, కలిగేటి ప్రవీణ్ కందూర్, సుధాకర్‌లను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా బక్క రమేష్, కార్యదర్శులుగా బిక్క నరేందర్ రాథోడ్, నరేందర్‌లతో పాటు ట్రెజరర్‌గా బిక్క రాకేష్‌తో పాటు మరో ఆరుగురు మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

తప్పిదాలు లేకుండా సర్వే చేపట్టాలి

- గ్రామాల్లో సర్వే ను పరిశీలించిన తహసీల్దార్ రాజమోహన్

తలమడుగు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర ఇంటింటి సర్వేను ఎలాంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో 11043 ఇండ్లను గుర్తించడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వేను నిర్వహించేందుకు 104 ఎన్యూమరేటర్లు, 10 మంది సూపర్ వైజర్లు నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా సర్వే నిర్వాహణ కోసం ప్రభుత్వం నియమించిన అధికారులే సర్వేకు వెళ్లాలన్నారు. ఎవరైనా బినామీ సిబ్బందిని నియమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఈ సర్వేలో కుటుంబ యజమాని అందించిన వివరాలు సమగ్రంగా పొందుపరచాలన్నారు. సర్వేలో ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సర్వేలో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వే పనులను ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో సుధీర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, సూపర్‌వైజర్ దిలీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజమోహన్

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

- రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్రప్రసాద్ మాదిగ

ఆదిలాబాద్ అర్బన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని మాదిగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్రప్రసాద్ మాదిగ అన్నారు. ఆదివారం బీసీ భవనంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగు గంగయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మాదిగ ఉపకులాల ఉద్యోగుల సదస్సులో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామని మాటఇచ్చి తప్పిందన్నారు. దీంతో మాదిగ ఉప కులాలకు రావాల్సిన ఎస్సీరిజర్వేషన్ ఫలాలు అందక ఉద్యోగ, విద్యరంగంలో తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధకరమన్నారు. ఇందులో ఉప్పరిపల్లి నాగభూషణం, కొల్లూరుశంకర్, తరుడివసంత్, సాంబశివరావు, సందూరివినయ్‌సాగర్,గుర్రాల ఆశణ్ణ, కొప్పర్తి రాజన్న, కూడాల నరసయ్య, అగ్గిమల్ల భూమన్న, ఆరెపల్లి గణేష్, చందల వెంకటేశ్, సోన్న సుధాకర్, దుమల శివ,రాజు, జిల్లాపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు దేవేంద్రప్రసాద్ మాదిగ

'రైతులు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి'

నేరడిగొండ, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని మండలంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి రాథోడ్‌జీవన్ అన్నారు. ఆదివారం మండలంలోని ధన్నూర్ డి.ఇక్షుగూడ గ్రామాల్లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణపై కూడా దృష్టి సారించాలని అన్నారు. పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

'అట్టడుగు వర్గాలకు విద్య, వైద్యం అందించాలి'

బోథ్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ఉచితంగా నాణ్యమైన విద్యను, వైద్యాన్ని అందించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గణేష్ మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. హామీలు నెరవేర్చేంత వరకు దశల వారీగా ఉద్యమాలు చేపడతామన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా ప్రచారకమిటీ సభ్యులు వెంకటేష్, బోథ్ మండల డీఎస్పీ అధ్యక్షుడు గణేష్ ఉపాధ్యక్షుడు పెందూర్ జల్దేవ్, నామోడే గజానంద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వైభవంగా గోపాలకాలా మహోత్సవం

ఆదిలాబాద్ అర్బన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో గోపాల కాలాను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మఠాధిపతి యోగానంద సరస్వతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభోపేతంగా సాగింది.అనంతరం పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తుల సమక్షంలో దహిహాండిని పగులగొట్టి అందరికి ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం పుగిడి ఆడుతూ భక్తులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా రాంనగర్‌లోని విఠల్‌రుక్మాబాయి ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, హారతులతో భక్తి భావాన్ని ఆచటుతుండడంతో ఆలయాలు భక్తజన సంద్రంగా మారాయి. కాగా ఆదివారం భజన కీర్తనల నడుమ పల్లకి ఊరేగింపు చేపట్టారు. ఈ శోభాయాత్రలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

'గడువులోగా పనులను పూర్తి చేయండి'

నార్నూర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని జామడ గ్రామం నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పనులను ఎంపీడీవో జవార్ ఆదివారం పరిశీలించారు. పంచాయతీరాజ్ డీఈ జాడి లింగన్నతో సంబంధిత పనుల విషయంలో అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మిగత పనులు కూడా గడువులో పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేపై సిబ్బందులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్త రాయాలి కుటుంబ సభ్యులు పూర్తి వివరాలను నమోదు చేయాలి పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రూప్‌దేవు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులున్నారు.

'మహారాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం'

మావల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఆదివారం యవత్మాల్ జిల్లా అర్ని నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జితేందర్ శివాజీ రావు మోగేకు మద్దతుగా ఆదివాసీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ బీజేపీ నాయకుల మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని అక్కడి ప్రజలను కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, ఇక్కడ కూడా కాంగ్రెస్ కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాహుల్ గాంధబూ నాయకత్వానికి మద్దతు తెలపాలని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ మహారాష్ట్రలో రావడం ఖాయమని స్పష్టంచేశారు. ఈ ప్రచారంలో సునీల్ జాదవ్, నారాయణ షిండే, గాటంజి బ్లాక్ ప్రెసిడెంట్ సహదేవ్ రాథోడ్, మాజీ సర్పంచ్ గొట్టి ప్రమోద్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



అర్ని నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలేటి

నిర్మల్ కల్చరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. 187 మంది లబ్ధిదారులు చెక్కులు అందుకున్నారు. నిర్మల్ పట్టణం, గ్రామీణ, సోన్, దిలావర్‌పూర్, నర్సాపూర్, లక్ష్మణచాంద, మామడ మండలాలకు చెందిన వారు చెక్కులు అందుకున్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వినతి

నిర్మల్ కల్చరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలంగాణ ఏక్తా సంఘం సభ్యులు మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్‌ను కోరారు. ఆదివారం షైక్ ముజాహిద్ ఆధ్వర్యంలో కమిషనర్‌ను కలిసి సన్మానించారు. మురికి కాలువలు, చెత్తా చెదారం తొలగించాలని కోరారు. కోతుల బెడద తొలగించాలన్నారు. నాయకులు మిన్హాజ్, సాజిద్, అల్మాస్, అమాన్, ఫాజిల్ హాష్మీ, తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం

నర్సాపూర్(జి), నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సమత సుదర్శన్ ఆదివారం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు ఆయన తెలిపారు. మహారాష్ట్రలోని నయాగావ్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తరఫున ప్రచార కార్యక్రమాలు కొనసాగించారు. అనంతరం ధర్మబాద్ చౌరస్తాలో జరిగిన పత్రికా సమావేశంలో ముథోల్ మాజీ శాసన సభ్యులు విఠల్ రెడ్డితో పత్రికా సమావేశం నిర్వహిం చారు. సమత సుదర్శన్ మాట్లాడుతూ... మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముథోల్ మాజీ శాసన సభ్యులు గడ్డిగారి విఠల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



మల్లాపూర్‌లో పట్ట పగలే వెలుగుతున్న వీధిదీపాలు

లక్ష్మణచాంద, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. గ్రామ ఆవాసాల నుంచి శివాలయం వరకు ఉన్నటువంటి ఎల్ఈడీ లైట్లు నిరంతరం వెలుగుతుండటం వలన గ్రామ పంచాయతీకి విద్యుత్ బిల్లు పెరిగి ప్రభుత్వ ధనం వృథా అవుతున్నట్లు పలువురు అంటున్నారు.

సభ్యత్వ నమోదు వంద శాతం పూర్తి చేయాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు

బోథ్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు వంద శాతం పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సభ్యత్వ నమోదు వందశాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. బోథ్ మండలంలోని 49 పోలింగ్ బూత్‌లు ఉండగా 17 పోలింగ్ బూత్‌ల్లో మాత్రమే క్రియాశీలక సభ్యత్వం చేయడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదుకు కృషిచేసిన బూత్ అధ్యక్షులను అభినందించారు. మిగతా పోలింగ్ బూత్‌ల వారు వంద శాతం సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని పేర్కొన్నారు. వారం రోజుల్లో పార్టీ ఆదేశం మేరకు సభ్యత్వ నమోదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కదం బాబురావు, మండల ఇంచార్జి మాధవరావు, మండల పార్టీ కన్వీనర్ బోరే రవీందర్, అన్ని మోర్చాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు మాజీ ఎంపీటీసీలు, శక్తి కేంద్రం ఇంచార్జిలు పాల్గొన్నారు.

ఫార్మాసిటీని రద్దు చేయాలి



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న లంబాడా నాయకులు

ఉట్నూర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటిని రద్దుచేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ రాథోడ్‌జనార్ధన్, లంబాడి హక్కుల పోరాటసమితి కార్యనిర్వాహక రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌చౌహాన్‌లు అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని లంబాడి తండాలైనా లగచర్ల గ్రామ గిరిజన లంబాడా రైతులను వేధించడం, అరెస్టు చేయడం, జైలుకు తరలించడం, మహిళలపై దౌర్జన్యం చేయడం తదితర సంఘటన పై నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం ఉట్నూర్ ఐబీచౌక్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిర సన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ రాథోడ్‌జనార్ధన్ మాట్లాడుతూ లంబాడి గిరిజనులను వేధించడం మానుకోవాలని, ఫార్మాసిటీ ఏర్పాట్లు రద్దు చేసుకోవాలని, గిరిజన లంబాడి భూములను తీసుకునే ఆలోచన విరమించుకోవాలని, జైల్లో పెట్టినటువంటి గిరిజనులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కి మెమోరాండం సమర్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇట్టి నల్లబ్యాడ్జీల నిరసన కార్యక్రమంలో లంబాడి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్‌నాయక్, బానోత్ రామారావు, రాథోడ్ నారాయణ, జాదవ్ మధుకర్, శ్రీరామ్‌నాయక్, నేతావత్ రాందాస్ నాయక్, రాథోడ్ గణేష్, జాదవ్‌రవి పాల్గొన్నాయి.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

ఆసిఫాబాద్, నవంబరు 17: గ్రూపు-3 పరీక్షలు, సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో సోమవారం 11గంటలకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అధికారులు, సిబ్బంది గ్రూపు-3 పరీక్షల నిర్వహణ, సమగ్ర కుటుంబ సర్వే విధుల్లో ఉన్నందున అధికారులెవరు అందుబాటులో ఉండరన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.

నేడు గ్రూపు-3 పరీక్షాకేంద్రాల పాఠశాలలకు సెలవు

ఆసిఫాబాద్, నవంబరు 17(ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 18న జిల్లాలో గ్రూపు-3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసిన పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒకప్రకటనలో పేర్కొన్నారు. గ్రూపు-3పరీక్షలు ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్- 3 పరీక్ష జరుగనున్నందున పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసిన విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న చలి తీవ్రత

● తగ్గుతున్న ఉష్ణోగ్రత
● పొగ మంచుతో కమ్ముకున్న గిరిపల్లెలు
● చలి మంటలు కాగుతున్న ఆదివాసిలు



పొగ మంచుతో నిండుకున్న గిరిజన గ్రామాలు

తలమడుగు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఆదివాసి గిరిజన ప్రాంతాలు అతి శీతలమైన ప్రాంతం. ఇక్కడ ఉదయం 10 గంటల వరకు పొగమంచుతో గిరి పల్లెల్లో మంచు దుప్పటిలో కమ్ముకోవడంతో చలి తీవ్రతతో గ్రామీణ ప్రజలు బయటకు వెళ్లలేక చలికి వణుకుతున్నారు. రోజురోజు చలి తీవ్రత ఎక్కువ కావడంతో ఉష్ణోగ్రత పడిపోవడంతో గ్రామీణ ప్రజలు చలికి వణుకుతున్నారు. సాయంత్రం 5 గంటలకే చలి మంటలు కాపుతున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రత ఎక్కువ ఉండటంతో గ్రామీణ ప్రజలు దుప్పట్లు కప్పుకొని పనులకు వెళుతున్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో మంచు పడటంతో గిరి పల్లెలన్నీ మంచుగా మారిపోతున్నాయి. అదే విధంగా వాగులు, వంకల్లో, పొగ మంచు నిండుకోవడంతో చూపరులను కనువిందు చేస్తున్నాయి. మండలంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయాలని



కమ్ముకున్న పొగమంచు

ఆదివాసి గిరిజనులు కోరుతున్నారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఆదివాసి గిరిజన ప్రాంతాలు అతి శీతలమైన ప్రాంతం. ఇక్కడ ఉదయం 10 గంటల వరకు పొగమంచుతో గిరి పల్లెల్లో మంచు దుప్పటిలో కమ్ముకోవడంతో చలి తీవ్రతతో గ్రామీణ ప్రజలు బయటకు వెళ్లలేక చలికి వణుకుతున్నారు. రోజు రోజు చలితీవ్రత ఎక్కువ కావడంతో ఉష్ణోగ్రత పడిపోవడంతో గ్రామీణ ప్రజలు చలికి వణుకుతున్నారు. సాయంత్రం 5 గంట లకే చలి మంటలు కావుతున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రత ఎక్కువ ఉండటంతో గ్రామీణ ప్రజలు దుప్పట్లు కప్పుకొని పనులకు వెళుతున్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో మంచు పడటంతో గిరి పల్లెలన్నీ మంచుగా మారిపోతున్నాయి. అదే విధంగా వాగులు, వంకల్లో, పొగ మంచు నిండుకోవడంతో చూపరులను కనువిందు చేస్తున్నాయి. మండలంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయాలని ఆదివాసి గిరిజనులు కోరుతు న్నారు.



చలి తీవ్రత పెరగడంతో చలి మంటలు కాగుతున్న ఆదివాసీలు



చలి మంటలు కాగుతున్న ఆదివాసీలు

చలి పంజా

ఆదిలాబాద్ అర్బన్ : ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో చలిపంజ విసురుతుంది. ఆదివారం జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30.8 డిగ్రీలుగా నమోదు కాగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 13.2 నమోదైంది. కాగా మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగ మంచు కప్పేస్తుంది. ఉదయం 9 గంటల వరకు ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారు. సాయంత్రం వేళల్లో పనులను త్వరగా ముగించుకొని ఇండ్లలోకి వెళ్తున్నారు. ప్రతి సంవత్సరం జిల్లాలో నవంబర్, డిసెంబర్ మాసాల్లోని అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జిల్లాలోని తలమడుగు, భీంపూర్, బోథ్, బేల తదితర మండలాల్లో అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాబోయే డిసెంబర్, జనవరి మాసాలను అతి శీతాల మాసాలుగా పరిగణిస్తారు.

దవాఖానాల్లో మందుల కొరత!

(5వ పేజీ తరువాయి...)

రోగులకు అత్యవసరం సమయంలో బయట కొనుగోలు చేసుకోవాలని ఫార్మాసిస్టులు చెప్తున్నారని రోగులు తెలిపారు.

పీహెచ్‌సీలకు నిధుల గ్రహణం

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా నిధుల గ్రహణం పట్టుకుంది. ఏడాదికి ఒక సారి రూ.1.75 లక్షలు ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం అభివృద్ధి నిధి కింద మంజూరు చేయాల్సి ఉంది. ఈ నిధుల ద్వారా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అత్యవసర మరమ్మతులు, అత్యవసర మందుల కోసం వినియోగిస్తారు. కాని ప్రభుత్వం గత రెండేళ్లుగా ఈ నిధులను మంజూరు చేయక పోవడంతో తాత్కాలిక మరమ్మతులు చేయించలేకపోతున్నామని సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రతి మూడు నెలలకు ఓసారి ఆసుపత్రి సలహాసంఘం సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాల్సి ఉండగా నిధులు రానపుడు సమావేశాలు ఎందుకని గత రెండేళ్లుగా ఆసుపత్రి అభివృద్ధి సంఘాల సమావేశాలు కూడా నిర్వహించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పేద ప్రజలు ఆధారపడి జీవిస్తున్న దవఖానాలకు మందుల అవసరాల కోసం నిధులు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కవులు సామాజిక స్పృహ కలిగిన రచనలు చేయాలి

ఆసిఫాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కవులు సామాజిక స్పృహ కలిగిన రచనలు చేయాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల కమిషనర్ మిర్యాల ఉదయ్‌బాబు అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో 57వగ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లాకేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు, కవి ధర్మపురి వెంకటేశ్వర్లు రచించిన వసుధా శతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు తమ కవితలు, రచనలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండే విధంగా రచించాలని సూచించారు. మంచి రచనలు రచించిన కవులు పాఠకుల మదిలో చిరస్థాయిగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కవులు రమేష్, సత్య నారాయణ, నారాయణమూర్తి, రేవతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజయ్య, రాధాకృష్ణచారి, శ్రీనివాస్, రాజయ్య, ఇషాక్, శ్రీదేవి, సవిత పెంటయ్య, శీలత, చరణ్‌సాకేత్, సాయివివేక్, అమర్‌బీన్ షైమద్, సిబ్బంది సదానందం, ప్రవీణ్, స్వర్ణలత, సతిదేవి, వెంకటరమణ, సలీం, రామయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జీవించే హక్కులు ప్రభుత్వాలు కల్పించాలి

● మానవహక్కుల వేదిక

ఉట్నూర్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు జీవించే హక్కులను రక్షించాలని మానవహక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు అన్నారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని రాంజీగోండు భవన్‌లో నిర్వహించిన మానవ హక్కుల వేదిక పదవ మహాసభలలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలకు ఉభయ జిల్లాల అధ్యక్షులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమస్యపై తల్లడిల్లుతున్నాడని, ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారితనం నుంచి తప్పుకుంటున్నాయన్నారు. దీని కోసం మానవ హక్కుల వేదికల కార్యకర్తలు నాయకులు ప్రజల మధ్య పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో రెండు జిల్లాల మానవహక్కుల వేదిక కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని భుజంగరావు వివరించారు. కాంప్లి అతిష్‌కుమార్, మోహమ్మద్ సుజిత్ కాన్‌ల అధ్యక్షతన రెండు సెషన్‌ల సమావేశాలు నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా రఘుత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సతీష్‌కుమార్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్య క్షులుగా సుజాతఖాన్, ప్రధాన కార్యదర్శిగా కె.వెంకట్‌లను నియమించడం జరిగిందని ప్రకటించారు. సమావేశంలో గోపినాథ్, నానికర్ శ్యామ్‌రావు, స్వరాజ్, బి.రాజు, శంకర్‌యాదవ్, వినోద్, క్రాంతి ప్రజ్ఞశీల్, సిడాం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



అభివాదం తెలుపుతున్న నాయకులు

పటిష్ఠ భద్రత మధ్య పరీక్షా పత్రాల తరలింపు

ఆసిఫాబాద్, నవంబరు 17: జిల్లాలో జరుగుతున్న గ్రూపు-3 పరీక్షల నిర్వహణకు స్ట్రాంగ్‌రూం నుంచి పరీక్షాపత్రాలను పటిష్ఠ భద్రత మధ్య తరలించారు. ఆదివారం కలెక్టరేట్‌లోగల స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచిన పరీక్షాప త్రాలు, ఓఎంఆర్ షీట్లను కేటాయించిన ప్రకారం జిల్లాలో ఏర్పాటు చేసిన 18పరీక్షాకేంద్రాలకు తరలించే ప్రక్రియను అదనపుకలెక్టర్, నోడల్ అధికారి దీపక్‌తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూట్ అధికారులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రా లకు పరీక్ష పత్రాలు, ఓఎంఆర్ షీట్లను నిర్ణీత సమ యంలో తరలించి ఆయా పరీక్షకేంద్రాల ముఖ్యపర్యవే క్షకులకు అందజేయాలని ఆదేశించారు. జిల్లాలో కేటా యించిన కేంద్రాలకు కోడ్‌ప్రకారం పత్రాలను అందజేయా లని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మధ్యాహ్నం జరిగే పేపర్-2 ప్రశ్నపత్రాలను సైతం నిర్ణీత సమయంలో అందజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పరీక్షల ప్రాంతీయసమన్వయకర్త లక్ష్మీనరసింహ, రూట్‌అధికారులు, ముఖ్య పర్యవేక్ష కులు తదితరులు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కౌటాల, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలో పలువురి కుటుంబాలను ఆదివారం మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. మండలంలోని తుమ్మిడిహెట్టికి చెందిన సీనియర్ నాయకుడు బొల్లంపల్లి విలాస్‌గౌడ్ తండ్రి నానాగౌడ్ నాలుగు రోజుల క్రితం మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మొగడ్‌దగడ్ గ్రామానికి చెందిన మాజీఎంపీటీసీ బొమ్మకంటి మనీష్ తండ్రి దివాకర్ అనారోగ్యంకు గురై నాగపూర్‌లో చికిత్స చేయించుకుని రాగా బాధితుడిని పరామర్శించారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

సిర్పూర్(టి), నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుకు ఆనుకుని కంచెలేకుండా ఉండడంతో ప్రమాదక రంగా ఉంది. ఈ రోడ్డు గుండా ప్రతి నిత్యం మహారాష్ట్రకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అలాగే పాఠశాలకు, కోర్టుకు వెళ్లేవారు రాక పోకలు సాగిస్తుంటారు. కంచే లేకపోవడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కంచే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశాంతంగా గ్రూపు-3 పరీక్షలు

● పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ ● ఆలస్యంగా వచ్చిన ఎనిమిది మందిని అనుమతించని అధికారులు

ఆసిఫాబాద్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆదివారం గ్రూపు-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 4471మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు కేటాయించారు. దీంతో పరీక్షా కేంద్రాలకు గంట ముందే అభ్యర్థులు చేరుకున్నారు. పోలీసులు అభ్యర్థు లను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి పరీక్షాకేంద్రాలకు అనుమతించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో 9పరీక్షా కేంద్రాల్లో 2304మంది అభ్యర్థులను, కాగజ్‌నగర్ పట్టణంలోని 9పరీక్షాకేంద్రాలలో 2167మంది అభ్యర్థులను పరీక్షలు రాసేందుకు కేటాయించారు. పేపర్-1లో 2794 మంది అభ్యర్థులు పరీక్షలురాయగా 1677మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పేపర్-2కు 2779 మంది అభ్యర్థులు పరీక్షలు రాయగా 1692మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాల్లోని పరీక్షాకేంద్రాలను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలనిర్వహణలో భాగంగా అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి సాయిలో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 18పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వెలుతురు, ఫ్యాన్లు, తాగునీరు ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల్లో ముఖ్య పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది సమన్వయంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతఏర్పాట్లు చేపట్టామన్నారు. మొదటిరోజు పేపర్-1, పేపర్-2పరీక్షలు పూర్తైన తరువాత సంబంధిత పత్రాలను బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూంకు తరలించామని ఆయన పేర్కొన్నారు. వారి వెంట అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, పరీక్షల రీజనల్ కోర్డినేటర్ లక్ష్మీనర్సింహం, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా ఒకనిమిషం ఆలస్యంతోకాగజ్‌నగర్‌లో నలుగురు, ఆసిఫాబాద్‌లో నలుగురు మొత్తం ఎనిమిది మందిని అనుమ తించలేదు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం గ్రూపు-3 పరీక్ష ప్రశాంతం గా జరిగింది. ఉదయం 9.35గంటల వరకు పరీక్ష హాలుకు అనుమతించారు. పట్టణంలో ఏడుకేంద్రాలను ఏర్పాటుచేశారు. బస్టాండు నుంచి వివిధ కేంద్రాలకు వెళ్లేందుకు కాగజ్‌నగర్ పోలీసులు మినీవ్యాన్‌లను ఏర్పాటు చేశారు. స్థానిక డీఎస్పీ రామానుజం, సీఐ రాజేంద్రప్రసాద్ ఏర్పాట్లను పరిశీలించారు. బస్టాండులో హెల్ప్‌డెస్క్ ఏర్పాటుచేశారు. ఎస్సైలు దీకొండ రమేష్, సుధాకర్ గట్టిబందోబస్తు నిర్వహించారు. చేతులు లేని దివ్యాంగుడు జాకీర్ పాషా గ్రూపు-3 పరీక్ష రాశాడు.పరీక్షకేంద్రాల్లో వికలాంగులు కోసం ప్రత్యేక వీల్‌ఛైర్స్‌ను ఏర్పాటు చేశారు.



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్..

గ్రూపు-3 పరీక్ష కేంద్రాలను ఆదివారం కలెక్టర్ వెంకటేష్‌దోత్రే పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షకేంద్రాల్లోని వసతులపై ఆరాతీశారు. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల, సెయింట్ క్లారెట్, వసుంధర డిగ్రీకళాశాల, నవోదయ, ఫాతిమా కాన్వెంటు పాఠశాలలను పరిశీలించారు. ఆయన వెంట సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా తదితరులున్నారు.



ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



కాగజ్‌నగర్‌లో పరీక్ష రాసేందుకు వచ్చిన రెండు చేతులు లేని దివ్యాంగుడు జాకీర్ పాషా



కాగజ్‌నగర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



ఆసిఫాబాద్‌లో అభ్యర్థులను తనిఖీ చేస్తున్న ఇన్విజిలేటర్లు, పోలీసులు



ఫోకస్

పెద్దపులి అలజడి

- పులికి హాని తలపెట్టొద్దు
- పెంబి, ఉట్నూర్ నుంచి నార్నూర్ అడవుల్లోకి టైగర్ ప్రవేశం



• చెరువు కట్టపై టైగర్‌పగ్ మార్క్స్ కొలతలు తీస్తున్న అటవీ శాఖ అధికారులు

• నాగపూర్ చెరువు కట్టపైన అటవీ అధికారులు గుర్తించిన పులిపగ్ మార్క్



ఉట్నూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండలంలో పులి అలజడి రాజుకుంది. శనివారం గంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని వంకతుమ్మ అడవుల్లో ఆవుల మందపై దాడి చేసిన పెద్దపులి నాలుగు ఆవులను గాయపరిచింది. దీంతో వంకతుమ్మ ప్రాంతంలోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పులి అలజడి రేగడంతో అటవీ శాఖ టైగర్ జోన్ అధికారులు శనివారం రాత్రి ఉట్నూర్ మండలంలోని దొంగ చింత, కుమ్మరికుంట తదితర ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆదివారం ఉదయం వాకింగ్ చేస్తున్న శ్యామ్‌పూర్‌కు చెందిన యువకులకు ఉట్నూర్ లింగోజితండా ఎక్స్‌రోడ్డు నుంచి ఆదిలాబాద్ వెళ్లే రహదారిపై పెట్రోల్ పంపు సమీపంలో పులి కంటపడింది. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన వారు పెద్దపులి వచ్చిందని తెలపడంతో అటవీశాఖ అధికారులు చీమనాయక్ తండా సమీపం నుంచి నాగాపూర్ చెరువు కట్టపైకి పెద్దపులి వెళ్లినట్లు అటవీశాఖ అధికారులు, నాగాపూర్ గ్రామస్థులు గుర్తించారు. అటవీ శాఖ అధికారులు చెరువు కట్టపైకి చేరుకొని పులి అడుగులను పగ్ మార్క్స్ గుర్తించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ చీమనాయక తండా, ఎంకా, నడ్డంగూడ, వడోని, దోబీఘాట్, చందూరి ప్రాంతాల ప్రజలు పత్తి ఎరడానికి పంట చేనులకి వెళ్లవద్దని, రెండురోజుల పాటు తమ పశువులను బయటకు పంపవద్దని కోరారు. పెద్దపులికి ఎలాంటి హాని జరగ కుండా చూసుకోవాలని, పంటచేలా రక్షణకు ఎవరైనా కరెంట్ వైర్లు పెడితే తొలగించుకోవాల ని సూచించారు. పెద్దపులికి ఎలాంటి హాని జరిగినా, హాని తలపెట్టిన వారికి ఏడేళ్ల జైలు శిక్ష ఉంటుందని ప్రజలు గ్రహించాలన్నారు.

• మూడు రోజుల్లో మూడు మండలాల అడవుల్లో పెద్దపులి

శుక్రవారం పెంబి అడవుల్లో అలజడి రేపిన పెద్దపులి శనివారం ఉట్నూర్ మండలంలోని వం కతుమ్మ అడవుల్లో ఆవుల మందపై దాడి చేసింది. ఆదివారం ఉదయమే ఉట్నూర్ మండలంలోని అల్లిగూడ లక్కెట్టిపేట గ్రామాల ప్రాంతాల మీదుగా ఉట్నూర్ ఆదిలాబాద్ ప్రధాన రహదారి దాటి నాగాపూర్ ప్రాజెక్టు ప్రాంతానికి చేరింది. పెద్దపులి వచ్చిందని తెలియడంతో అటవీ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి పులిజాడ కోసం తెలుసుకోవడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించారు. పులి ఎటువైపు వెళ్తుందా అని తెలుసుకుంటూ దానిని అనుసరిస్తున్నారు. నార్నూర్ మండలంలోని జామడ ప్రాంతంలో మధ్యాహ్నం ఎద్దుపై దాడి చేసినట్లు తెలియగానే అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. పెద్దపులి మహారా ష్ట్ర లేదా తిరిగి కవ్వాల్ టైగర్‌జోన్‌లోకి ప్రవేశించే అవకాశాలు ఉంటాయని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. పులిని వెంబడిస్తున్న అటవీ శాఖ బృందాలలో అధికారులు శిలానంద్, ప్రేమ్‌సింగ్, గోపాల్‌నాయక్, సుదర్శన్‌తో పాటు ఫారెస్టు బీట్ ఆఫీసర్లు ఉన్నారు.



వంకతుమ్మ అడవుల్లో పులిదాడిలో గాయపడ్డ ఆవు



చందూరి సమీపంలో పులిదాడి చేసిన ఎద్దుతో రైతు

గడ్డి గుడిసెలోనే గ్రామ పంచాయతీ

- ఇబ్బందుల మధ్య సిబ్బంది విధులు
- పట్టించుకోని అధికారులు



తలమడుగులో గడ్డి గుడిసెలో కొనసాగుతున్న లక్ష్యంపూర్ గ్రామ పంచాయతీ

తలమడుగు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు గత ప్రభుత్వ హయాంలో నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసినప్పటికీ సొంత భవనాలు నిర్మించకపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భవనాల్లోనే గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు పంచాయతీ పనులను కొనసాగిస్తున్నారు. వానకు తడుస్తూ. ఎండకు ఎండుతూ ఎన్నో ఇబ్బందులు పడుతూ పంచాయతీ పనులను అధికారులు నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో కొత్తగా ఏర్పడిన లక్ష్యంపూర్ గ్రామ పంచాయతీ భవనం గత కొన్ని సంవత్సరాలుగా గడ్డి గుడిసెలోనే కొనసాగడంతో ఇబ్బందులు తప్పడం లేదు. కాగా గత రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం హయాంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం రూ. 20 లక్షలు మంజూరు చేయగా.. అధికారులు కాంట్రాక్టర్లు గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించినప్పటికీ రెండు సంవత్సరాలు దాటుతున్న ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు విడుదల చేయకపోవడంతో పనులు కాంట్రాక్టర్ నత్తనడకన సాగిస్తున్నారు. అదేవిధంగా పంచాయతీ భవనం నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని గ్రామస్థులు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి త్వరగా నిర్మాణ పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ నిర్మాణ భవనం



పరీక్ష సమయం మించి పోతుండడంతో పరీక్ష కేంద్రానికి పరుగులు పెడుతున్న అభ్యర్థులు





పరీక్ష కేంద్రం వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసు సిబ్బంది

ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

- పేపర్-1కు 10,255, పేపర్-2కు 6581 మంది హాజరు
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ
- కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు



పరీక్ష కేంద్రంను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఆదిలాబాద్‌అర్బన్,నవంబరు17(ఆంధ్రజ్యోతి)ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన మొదటి రోజు గ్రూప్ -3 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. నిమిషం నిబంధన అమలులో ఉండడంతో అభ్యర్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా 29 పరీక్ష కేంద్రాలలో నిర్వహించిన ఈ పరీక్షకు 10,255 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 6612 మంది అభ్యర్థులు హాజరు కాగా 3643 అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీలు వేర్వేరుగా జిల్లా కేంద్ర ంలోని పలు సెంటర్లు, మావలలోని నలంద కళాశాల, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరుగుతు న్న గ్రూప్ -3 పరీక్షలను, హాజరుశాతాన్ని పరిశీలించారు. గ్రూప్ -3 పరీక్ష కేంద్రాలను ఆయన అకస్మీకంగా సందర్శించి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు తగుసూచనలు చేశారు. మొదటి రోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్ 1జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటిస్ పరీక్షకు జిల్లాలోని 29 పరీక్ష కేంద్రాల్లో 10,255 అభ్యర్థులకు గాను 6612 అభ్యర్థులు పరీక్షకు 64.48 శాతం హాజరు కాగా, 3,643 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు అధికారులు వెల్లడించారు. అదే విధంగా మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 6581 మంది హాజరు కాగా 3,674 మంది గైర్హాజరయ్యారని (64.17శాతం) నమోదు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం సైతం పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వ హించాలన్నారు. పరీక్షకేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ను అనుమతించరాదని, అభ్యర్థులను క్షుణంగా పరిశీలించిన అనం తరమే పోలీసులు, అధికారులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అటు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు గట్టి పోలీసు బందోబ స్తును ఏర్పాటుచేశారు. అభ్యర్థులను క్షుణంగా పరిశీలించిన అనంత రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేశారు. కాగా నిమి షం నిబంధనతో గ్రూప్-3 పరీక్షకు కొందరు ఆలస్యంగా వచ్చారు. అప్పటికే అధికారులు గేట్లు మూసివేశారు. దీంతో పలువురు కలెక్టర్ వద్ద మొర పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో వెనుదిరిగారు.



పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా రావడంతో వెనుదిరుగుతున్న అభ్యర్థులు

వైభవంగా కొనసాగుతున్న శ్రీవైష్ణవ ఆయుత చండీ యాగం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

నిర్మల్ కల్చరల్, నవంబరు17 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీవైష్ణవ ఆయుత చండీ యాగం గత వారం రోజులుగా వైభవంగా కొనసాగుతోంది. శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణజ్యోతి స్వరూపానందస్వామి ఆధ్వర్యంలో 84వ విశ్వశాంతి మహా యాగానికి పెద్దఎత్తున ప్రజలు హాజరవుతున్నారు. పట్టణంతో పాటు సమీప గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి యాగాన్ని సందర్శిస్తూ పూజలో పాల్గొంటున్నారు. చెతుర్వేద పూర్వక మహాగణపతి, మహాసౌర, సుదర్శన, లక్ష్మీనారాయణ సహిత శ్రీమద్భాగవత యాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఉమామహేశ్వర కల్యాణోత్సవం జరుపనున్నారు. ప్రతీరోజు జరిగే కార్యక్రమాలకు రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు, భక్తులు యాగంలో పాల్గొంటున్నారు.



హాజరైన భక్తజనం

సాలేగూడలో నీటి కష్టాలు

- వారం నుంచి నిలిచిన మిషన్ భగీరథ సరఫరా
- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని అధికారులు
- వ్యవసాయ బోర్ల నుంచి నీరు తెచ్చుకుంటున్న గ్రామస్థులు

జర దేఖో!!



ఎడ్ల బండిపై నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థుడు




నీటి కుళాయి వద్ద గ్రామస్థులు

ఇంద్రవెల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తాగునీటికి ఇబ్బంది రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. అయితే అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని సాలేగూడ గ్రామంలో ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం కిలో మీటర్లు దూరం వెళ్లి పంట పొలాల్లో ఉన్న బోరు బావుల నుంచి బిందెలతో నీళ్ళు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొంది. మండలంలోని తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాలేగూడ గ్రామంలో ఆదివాసీ గిరిజనుల కుటుంబాలు 75 వరకు నివాసముంటున్నారు. ఈ కుటుంబాలకు తాగునీటి సౌకర్యం కోసం రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకును ఏర్పాటు చేసి అధికారులు నీటిసరఫరా చేస్తున్నారు. అయితే గతవారం రోజుల నుంచి మిషన్ భగీరథ రక్షిత మంచినీటి ట్యాంకుకు నీరు అందడం లేదు. ఫలితంగా గ్రామంలో తాగునీటి కష్టాలు నెలకొన్నాయి. గ్రామంలో ఎక్కడా తాగునీటి సరఫరా లేకపోవడంతో గ్రామస్థులు పంట పొలాల్లో ఉన్న వ్యవసాయ బోరు బావుల దగ్గరకు మోటార్ సైకి ళ్లు, ఎడ్ల బండ్లపై వెళ్లి బిందెలతో నీటిని తెచ్చుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. పంటపొలాల్లో కూడా విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో మాత్రమే నీళ్ల తెచ్చుకోవడానికి వీలవుతుంది. విద్యుత్ సరఫరా లేకపోతే వ్యవసాయ బోర్ల వద్ద నీటి కోసం పడిగావులు కా యాల్సిందే. నీళ్ళు తెచ్చుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండల అధికారులు తాగునీటి కోసం ప్రజలు కష్టాలు పడుతున్నా సమస్య పరి ష్కారం కోసం అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో తాగునీ టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



పొలాల్లోని బోరు బావుల వద్ద నీటిని పట్టుకుంటున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.3 । కనిష్ఠం 16.5

నిర్మల్
జిల్లా వార్తలు
8
సోమవారం 18 నవంబరు 2024

'మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత'

లక్ష్మణచాంద, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు సోన్, నిర్మల్ రూరల్, లక్ష్మణచాంద మండలాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాను నిలిపి వేస్తున్నట్లు మిషన్ భగీరథ కార్యనిర్వాహక అభియంత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ 10 ఎంఎల్‌డీ గాంధీనగర్ నీటి శుద్ధీకరణ కేంద్రం, పైప్‌లైన్ల నిర్వహణలో భాగంగా నీటిసరఫరా నిలిపి వేయనున్నట్లు వివరించారు. సోన్, నిర్మల్ రూరల్, లక్ష్మణచాంద మండలంలోని గ్రామ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు.


● జిల్లాలో ప్రధాన సాగునీటి ప్రాజెక్టు అయిన కడెం ప్రాజెక్టు ఇదే..


● కడెం ప్రాజెక్టులో మట్టితో పూడిక నిండిపోయిన దృశ్యం(ఫైల్)

ఆయకట్టు రైతుల.. హర్షాతిరేకలు

- కడెం ప్రాజెక్టులో పూడికను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- కడెంలో సిల్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు
- స్థల సేకరణలో నిమగ్నమైన అధికారులు
- ఆదాయ వనరుగా పూడికతీత
- మట్టి, ఇసుకను వేరు చేసేందుకు ఏజెన్సీల నియామకం
- రైతులు, నిర్మాణదారులకు కొనుగోళ్ల అవకాశం

నిర్మల్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): కడెం ప్రాజెక్టులోని పూడికను తొలగించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయకట్టు రైతాంగం హర్షాతిరేకలు వ్యక్తం చేస్తోం ది. ఈ పూడిక పనుల్లో భాగంగా కడెం ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 7.603 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ఇందులో 3 టీఎంసీల వరకు పూడిక ఉన్నట్లు ఇంజనీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. పూడిక కారణంగా ప్రాజెక్టులో నీటిమట్టం లెక్కలు తలకిందులవుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పూడికను తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన కారణంగా తమ యంత్రాంగం ఆ దిశగా దృష్టి కేంద్రీకరిస్తోంది. అయితే ప్రాజెక్టు రిజర్వాయర్ నుంచి తీసే పూడికను ఏవిధంగా వినియోగించాలనే అంశంపై పెద్ద ఎత్తున కసరత్తు చేశారు. ఇరిగేషన్ అధికారులు, హైడ్రాలజీ విభాగం అధికారులు రిజర్వాయర్‌లో నుంచి తీసిన పూడికను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగా కడెం ప్రాజెక్టు సమీపంలోనే పూడిక ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ యూనిట్ ఏర్పాటు కోసం దాదాపు 20 నుంచి 30 ఎకరాల వరకు ప్రభుత్వ స్థలాన్ని సేకరించనున్నారు. ఇప్పటికే రెండు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాన్ని అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ గ్రామాల్లో ప్రాసెసింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేస్తారు. ప్రాజెక్టు నుంచి తీసుకువచ్చిన పూడికను ప్రాసెసింగ్ యూనిట్‌లో మట్టి, ఇసుకగా వేరు చేస్తారు. ఈ రెండింటిని అటు రైతులకు ఇటు భవన నిర్మాణదారులకు విక్రయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టబోతోంది. మరో వారం రోజుల్లోగా పూడిక తీత పనులు అలాగే పూడిక ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు వీటి పనులు చేపట్టే ఏజెన్సీల నియామక ప్రక్రియ లాంటి అంశాలపై స్పష్టతరానుందని అంటున్నారు. గత మూడు రోజుల నుంచి కడెం ప్రాజెక్టు అధికారులు ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులతో చర్చించేందుకు హైదరాబాద్‌లోనే మకాం వేశారని అంటున్నారు.


● కడెం రిజర్వాయర్

ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు దిశగా..

కాగా, రిజర్వాయర్ నుంచి తీసిన పూడికను ప్రాసెసింగ్ చేసేందుకు కడెం ప్రాంతంలో ఓ ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. పూడికను ఇటు మట్టిగా.. అటు ఇసుకగా వేరు చేసేందుకు ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేస్తేనే ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. లేనట్లయితే తొలగించిన పూడికను ఎక్కడ నిల్వ చేయాలనే విషయంపై కూడా అధికారులకు ఇబ్బందులు ఏర్పడతాయంటున్నారు. ప్రాసెసింగ్ యూనిట్‌లో వేరు చేసే మట్టిని రైతులకు ఉచితంగానైనా లేదా కనీస ధరకైనా విక్రయించాలని భావిస్తున్నారు. అలాగే ఇసుకకు భారీ డిమాండ్ ఉన్న కారణంగా ప్రాసెసింగ్ యూనిట్‌ల ద్వారా ఇసుకను నిర్మాణదారులకు విక్రయించాలనుకుంటున్నారు. అయితే ఈ యూనిట్ ఏర్పాటును పీపీపీ పద్ధతిలో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. యూనిట్ ఏర్పాటును సంబంధిత ఏజెన్సీలకు అప్పజెప్పి ఆ ఏజెన్సీలకే మట్టి, ఇసుకను అమ్ముకునే విధంగా చేయనున్నారని అంటున్నారు. దీనికి సంబంధించి సర్కారుకు పన్ను చెల్లించాల్సిన అవసరం ఉంటుందని చెబుతున్నారు.

మూడు టీఎంసీలకు పైగా పూడిక

కడెం ప్రాజెక్టులో చాలా సంవత్సరాల నుంచి వరద కారణంగా పెద్ద ఎత్తున పూడిక వచ్చి చేరుతోంది. ఎగువన గల చిక్‌మాన్ వాగు నుంచే కాకుండా చుట్టు పక్కల వాగులు, వంకల నుంచి ప్రతియేటా లక్షల టన్నుల్లో పూడిక రిజర్వాయర్‌లోకి వచ్చి చేరుతోంది. అయితే పూడిక కారణంగా నీటి నిల్వ సామర్థ్యం సైతం క్రమంగా తగ్గిపోతుందని అంటున్నారు. దీని కారణంగా వరద ప్రవాహం పెరిగే సమయంలో గరిష్ఠ, కనిష్ఠ నీటి మట్టాలను లెక్కించడంపై స్పష్టత ఉండడం లేదని చెబుతున్నారు. ప్రాజెక్టు గేట్లు ఏత్తే విషయంలో కూడా పూడిక సమస్యగా మారుతుందని చెబుతున్నారు. ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 7.603 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 3 టీఎంసీలకు పైగా రిజర్వాయర్‌లో పూడిక చేరుకుందని అంటున్నారు. మరో మూడు నాలుగు సంవత్సరాల్లో పూడికను తొలగించనట్లయితే రిజర్వాయర్ రూపురేఖలు మారిపోయి నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉంటుందని పేర్కొంటున్నారు.

స్థల సేకరణలో అధికారులు

సిల్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ప్రాజెక్టు అధికారులు స్థల సేకరణపై దృష్టి కేంద్రీకరించారు. రెవెన్యూ అధికారులతో కలిసి ప్రాజెక్టు అధికారులు ఇప్పటికే కడెం సమీపంలోని రెండు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించారు. ఈ రెండు గ్రామాల్లో దాదాపు 30 ఎకరాల వరకు ప్రభుత్వ స్థలం ఉన్నట్లు, దీని కారణంగా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు ఉండబోవని అంటున్నారు. మరో వారం పది రోజుల్లోగా పూడిక తీత పనులతో పాటు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు విషయంలో పూర్తిస్థాయి స్పష్టత రానుందని అంటున్నారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

● పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశం


పరీక్షా కేంద్రానికి వస్తున్న ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్‌కల్చరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గ్రూప్- 3 పరీక్షాకేంద్రాలను ఆదివారం కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. సెయింట్ థామస్ స్కూల్, చాణక్య పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును పరిశీలించారు. అధికారులకు సూచనలు చేస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దన్నారు. 8,124 మందికి గాను 4,710 విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ వాసవి, రవి, విన్నర్స్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాలను పరిశీలించారు.


పరిశీలిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ

జిల్లా ఎస్పీ జానకీషర్మిల ఆదివారం గ్రూప్- 3 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు, వసతులను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది గుర్తింపుకార్డు కలిగి ఉండాలన్నారు. బయోమెట్రిక్, ఐడెంటిఫికేషన్ సమస్య ఎదురైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని తెలి పారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. సీఐ ప్రవీణ్‌కుమార్, నవీన్ కుమార్ ఎస్పీతో పాటు ఉన్నారు.


పరీక్షా కేంద్రం వద్ద పోలీసుల భద్రత

తొలిరోజు పరీక్ష ప్రశాంతం ● 57.98 శాతం హాజరు

టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్ష తొలి రోజు నిర్మల్ జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లాలో 24 కేంద్రాల్లో 8,124 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 4,710 హాజరయ్యారు. 3,414 మంది హాజరుకాలేదు. హాజరుశాతం 57.98గా నమోదైంది.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్

సోన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాకపట్ల, మాదాపూర్, గంజాల్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంజులాపూర్ ఆధ్వర్యంలో ఆదివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ భీమ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌కృష్ణప్రసాద్ రెడ్డి, వైస్‌చైర్మన్ బర్మ గంగాదాస్, డైరెక్టర్లు నక్కల మధుకర్ రెడ్డి, అల్లూరి శ్రీనివాస రెడ్డి, సాధ విజయ్‌కుమార్‌లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వీడీసీ, ప్రజాప్రతినిధులున్నారు.

సర్వేలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తపడాలి


ఖానాపూర్ మండలంలో కుల గణన సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో

● ఖానాపూర్ ఎంపీడీవో సునీత

ఖానాపూర్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేలో ఎటువంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త పడాలని ఖానాపూర్ ఎంపీడీవో సునీత ఎన్యుమరేటర్లకు సూచించారు. ఆదివారం మండలంలోని సుర్జాపూర్, మేడంపల్లె, గోసంపల్లె, పాత ఎల్లాపూర్, దిలావర్‌పూర్, సేవ్యానాయక్ తండా, బావాపూర్(కే) గ్రామాల్లో నిర్వహిస్తున్న కులగణన సర్వేను ఎంపీవో చిక్యాలరత్నాకర్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఎన్యుమరేటర్లకు సలహాలు, సూచనలు చేశారు.

లక్ష్మణచాంద: మండలంలోని బోర్గాం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న కుటుంబ సర్వేను ఎంపీడీవో రాధారాథోడ్ ఆదివారం పరిశీలించారు. విదేశాలకు వెళ్లిన వ్యక్తుల సమాచారాన్ని కూడా సంపూర్ణంగా ప్రొఫార్మాలో నమోదు చేయాలని కోరారు. సర్వేను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.


బోర్గంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధారాథోడ్

నిర్మల్‌కల్చరల్ : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేకు అన్ని వర్గాల వారు సహకరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రాజేష్ నాయక్ ఒక ప్రకటనలో కోరారు. వివిధ సామాజిక వర్గాలు సర్వేతో లబ్ధిపొందనున్నారని తెలిపారు.

చెక్‌పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా ఎస్పీ జానకీషర్మిల

సారంగాపూర్, నవంబరు 17 (ఆంధ్ర జ్యోతి) : మహారాష్ట్ర శాసన సభఎన్నికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ఆదివారం మండలంలో గల సిరిపెల్లిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలించి, చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు పలు సూచనలను ఇచ్చారు. మహారాష్ట్రలో ఈ నెల 20వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తనిఖీలను ముమ్మ రంగా చేయాలని సిబ్బందితో పేర్కొన్నారు. ఆయా చెక్‌పోస్టల వద్ద సీజ్‌చేసిన నగదు, లిక్కర్‌తో పాటు ఇతర వస్తువుల వివరాలను చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధి కారులతో వివరించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు, మద్యం, ఇతర సామగ్రి చేరవేయటానికి చెక్‌పోస్టల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నియంత్రించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు మహారాష్ట్ర నుంచి తెలంగాణకు రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాహనాలను తనిఖీ చేసే సమయంలో వీడియోగ్రఫీ తీసుకోవాలన్నారు. చెక్‌పోస్టలలో విధులు నిర్వర్తించే సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది, చెక్‌పోస్ట్ సిబ్బందిలు ఉన్నారు.


చెక్‌పోస్ట్ రికార్డును పరిశీలిస్తున్న ఎస్పీ

గిరిజనులకు ప్రభుత్వం పెద్దపీట వేయాలి

● బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ● దండారి చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న మహేశ్వర్ రెడ్డి

మామడ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గిరిజనులకు ప్రభుత్వం పెద్దపీట వేసి ఆదుకోవాలని, అభివృద్ధిలో ముందుకు తీసుకురావాలని బీజేపీ శాసన పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం నుంచి దండారీ ఉత్సవాల్లో భాగంగా మంజూరైన చెక్కులను తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. మామడ మండలానికి చెందిన ఏడుగురికి గుస్సాడీ కళాకారులకు రూ.15,000ల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కళాకారులను గుర్తించి వారి నైపుణ్యానికి తగ్గట్టుగా వేతనం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం, నీటి సౌకర్యం లేని వాటిని వెంటనే మంజూరు చేసి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ సౌజన్య జాలంనాయక్, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.